# పేదవాడి కోపం

◆ జంధ్యాల భారతి ◆

## ఆకాశం చిల్లులు పడ్డట్టు వర్షం జోరున కురుస్తోంది.

ప్రకృతికి పిచ్చి పట్టినట్టు పల్లెమీద కసి తీర్చుకుంటోంది. గాలికి చెట్లు జడలు విరబోసుకున్న దెయ్యాల్లా ఊగుతున్నాయి.

ఆ నిశ్శబ్ద నిశీధిలో.......

భీకరంగా నిలబడ్డ రాక్షసుడిలా వుంది రాయుడుగారి బంగళా! రాయుడుగారి వాకిట్లో కుక్కలు మృత్యుఘోషలా కుయ్యోమని మొరుగుతూ ఒళ్లు జలదరింప చేస్తున్నాయి.

"దొరా! దొరా!!"

వున్నట్టుండి గూడెం వైపు నుంచి పెద్ద గుంపొకటి రాయుడి బంగళా వైపు రాసాగింది. అందరి చేతుల్లో కర్రలున్నాయి. కొందరి చేతుల్లో లాంతర్లు వూగుతున్నాయి. వాళ్ళ నడకలో ఏదో ఆతృత — హడావిడి.....

"దొరా! తలుపు తీ దొరా!" అందరికంటే ముందు పరుగెత్తుకొచ్చిన ఎర్రన్న రాయుడి బంగళా తలుపులు దబదబా బాదసాగాడు.

అంతలో గూడెం జనం అంతా బంగళా వరండాలోకి చేరుకుని అప్పటి దాకా నెత్తిమీద కప్పుకున్న తువ్వాళ్ళు, గోనెసంచులు తీసి విదిలించుకోసాగారు.

"దొరా! బేగి తలుపు తీ దొరా!" ఈసారి ఇంకో ఇద్దరు ముగ్గురు వెళ్లి తలుపు దడదడలాడించారు.

బయట జరుగుతున్న ఈ గొడవ లోపలి గదుల్లో ఎక్కడో ఎత్తయిన పందిరి మంచంలో మెత్తటి పరుపు మీద... పట్నం నుంచి స్పెషల్ గా తెప్పించిన రజాయి కప్పుకుని వెచ్చగా పడుకున్న రాయుడికి వినిపించలేదు.

ముందుగా లేచింది రాయుడి నౌకరు.

వాడు భయం భయంగా వెళ్లి రాయుడిని లేపాడు.

"ఏంరా యెదవ నాయాలా ఈ వేళప్పుడొచ్చి నిద్రలేపుతావు" హుంకరించాడు రాయుడు.

"దొరగారూ! గూడెపోళ్ళంతా వొచ్చి బంగళాముందు చేరినారు. ఏటయిందో ఏటో! తవర్ని పిలుస్తుండారు"

"గూడేమేంట్రా? ఏ గూడెం" నిద్రమత్తులో వున్నాడు రాయుడు.

"సెరువు గట్టు గూడెవండీ"

రాయుడు లేచి కిర్రు చెప్పులు వేసుకుని, రగ్గు భుజాల మీదుగా కప్పుకున్నాడు. ఆ తర్వాత తీరిగ్గా పెద్ద చుట్టతీసి వెలిగించుకుని, రెండు దమ్ములు పీల్చివదిలాడు.

దడదడలాడుతూ తలుపులు తెరచుకున్నాయి.

"ఎవ్వరా అది? ఏం కొంప మునిగిందని ఈ అర్థరాత్రి వేళ వచ్చార్రా?"

మంచి నిద్ర పాడుచేసినందుకు హుంకరించాడు రాయుడు.

"నిజంగానే కొంపలు మునిగిపోతుండాయి దొరా! పెద్ద సెరువు కట్టలు తెగేట్టుండాది... కట్టలు తెగినాయంటే గూడెం మునిగిపోద్దిదొరా!" సాంబడు విలవిల్లాడుతూ చెప్పాడు.

"అయితే నన్నేం చెయ్యమంటార్రా? మీ గూడెం మునిగిపోకుండా కాపలా కాయానా?" నవ్వు — నవ్వుకాదది హేళన.

రాయుడి నవ్వుకి రెచ్చిపోయిన మాణిక్యం ముందుకి వురికాడు. మాణిక్యాన్ని తగ్గమన్నట్టు వెనక్కు లాగాడు. తలపండిన వృద్ధుడు రంగయ్య.

"అదిగాదొరా! తవరి టాకటేరు ఇప్పించినారంటే సెరువు కట్టకి మట్టి పోసుకుంటా దొరా!" వచ్చిన విషయం చెప్పేడు రంగయ్య.


"ఏమిటి?" ఆశ్చర్యపోయినట్టు చూశాడు రాయుడు.

"చెరువు కట్ట పోసుకోడానికి నా ట్రాక్టరు ఇవ్వాలా? ట్రాక్టరంటే ఏంటనుకున్నార్రా? వేలు పోసి కొన్న వస్తువు. ఎద్దుబండి అనుకొన్నార్రా? ఈ వర్షంలో, ఈ రొచ్చులో నడిస్తే అది... అసలది ఎందుకైనా పనికొస్తద్రా? వెళ్లండ్రా వెళ్లండి. .. మంచి నిద్ర పాడు చేశారు"

"దొరా!" కోపంతో ముందుకు దూకాడు సాంబుడు. "మా గూడెపోళ్ల ప్రాణాలు పోతావుంటే నీకు నీ ట్రాక్టరు ఎక్కువైందా?"

"రేయ్! ఏంట్రోయ్ మీది మీది కొస్తున్నావ్? బంగారంలాంటి ట్రాక్టరు మీకివ్వాలా? నేనివ్వనా ఏం చేసుకుంటారో చేసుకోండి...."

"రేయ్ సాంబా! నువ్వాగరా! దొరా! సెరువు గట్టుకు మట్టి పోసుకుని నీ టాకటరు బద్రంగా



●●●

కథల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ

●●●

నీకిచ్చేత్తాం దొరా! పెద్ద సెరువు పొంగుతావుండాది. కట్ట తెగినాదంటే గూడెంలో పిల్లా పెద్ద, గొడ్డూ గోదా తుడిసి పెట్టుకుపోతాయి. నీకాళ్ళట్టుకుంటా, టాకటరు ఇప్పించు దొరా!'' రాయుడి కాళ్ళమీద పడ్డాదు రంగయ్య.

రాయుడు నింపాదిగా జేబులోంచి ఇంకో చుట్ట తీసుకుని వెలిగించుకుని రంగయ్యను కాళ్ళతోనే అవతలికి నెట్టేశాడు.

''రేయ్ ! చెపుతుంటే మీక్కాదూ! పొండవతలికి, ట్రాక్టరు ఇచ్చేది లేదు. వెధవల్లారా పొండి'' కసిరాడు.

''దొర మంచిగా సెపితే యినేట్టు లేదు. సెడ్డు పగలగొట్టి ట్రాక్టరు బయటికి తియ్యండిరోయ్'' సాంబుడు ముందుకు పరిగెత్తబోయాడు.

''రే సాంబా! అట్టాంటిపని సెయ్యమాకరా, ఆనక పెద్దోళ్ళతో యవ్వారం, కేసెట్టి జైల్లో తోయించెయ్యగల్రు'' రంగయ్య అడ్డుపడ్డాడు.

అంతలో గూడెం వైపు నుంచి మరో గుంపు ఉరకలు పరుగులతో వచ్చింది.

''ఏరా! ఇంకా ఇక్కడే వున్నారు? అక్కడ పెద్ద చెరువు కట్ట తెగడానికి సిద్దంగా వుంది.

●●●

**పెద్ద చెరువు జడలు విరబోసుకున్న గంగానమ్మలా పొంగుతోంది.**

●●●

గూడెంలో ఆడోళ్ళూ, పిల్లోళ్ళూ భయపడిపోతున్నారు. దొర ట్రాక్టరు ఇచ్చాడా?'' అందర్లోకీ దృఢకాయుడిగా, చదువుకున్న వాడిలా వున్న శివుడు అడిగాడు.

''దొర ట్రాక్టరు బంగారమంట, ఇయ్యనంటున్నాడు శివన్నా!'' సాంబుడు వ్యంగ్యంగా అన్నాడు.

''ఇప్పుడెట్టాగరా? అవతల సెరువు పొంగిందంటే గూడెం గూడెమంతా మునిగిపోద్ది''

''ఇంకా సూత్తారేంట్రా? దొర ఏం సేత్తాడో ఆనక సూద్దాం! ముందు సెడ్డు పగలగొట్టి ట్రాక్టరు బయటికి తియ్యండి'' సాంబుడు, మరో నలుగురు యువకులు షెడ్ వైపు పరిగెత్తారు.

రాయుడి మనుషులు వాళ్ళతో కలబడ్డారు. మరుక్షణం అక్కడ పెద్ద దొమ్మీ జరిగేదే రంగయ్య అడ్డుపడకుండా వుంటే—


''రేయ్ ! ఎర్రోళ్ళల్లారా! ఎల్దాం పదండిరా! దొరా! నీ టాకటరు నువ్వే వుంచుకో, పూజ సేసుకో దొరా! గూడెపోల్లు ఎటైపోతే నీ కెందుకు? పోదాం పదండ్రా! ఆ గంగావమ్మ తల్లి దయుంటే బతుకుతాం, లేదంటే సత్తాం. ఆ తల్లే కన్నెర్రసేత్తే ఆపేటందుకు మనం ఎవుళ్ళంరా?''

రంగయ్య యువకుల్ని శాంతపరచి వెనక్కి మళ్ళించాడు.

అంతా గూడెం వైపు మళ్ళుతుండగా రాయుడు విజయగర్వంతో మీసాలు మెలివేస్తూ,

''పొండ్రా! ఎదవల్లారా! పేదవాడి కోపం పెదవికి చేటు. మీరు నన్నేం చేస్తార్రా?'' అన్నాడు వికటంగా నవ్వుతూ.

శివుడు వెనక్కి తిరిగి చూసి మళ్ళీ ముందుకు





## సెక్సీ ఇమేజ్!

సీదా సాదా నటిగా పేరు పొందిన 'జూహీచావ్లా' ప్రస్తుతం సెక్సీ గర్ల్‌గా మారిపోయింది. 'ధర్మేష్‌దర్శన్' దర్శకత్వం వహించిన 'లుటేరే' చిత్రంలో ఆమె చూపించిన సెక్సీ, సొంపులు యువకులను వెర్రెక్కించాయి. 'జూహీ'లో ఇంత వెరైటీ వుందా! అని ఆశ్చర్యపోతున్నారట!

కదిలాడు.

"శివన్నా! ఇప్పుడేటి సెయ్యాల?" అడిగాడు మాణిక్యం.

ఒక్క క్షణం ఆలోచించాడు శివుడు. ఒకే ఒక్క క్షణం.

"రేయ్! సాంబా, మాణిక్యం, ఎర్రన్నా, గోవిందూ, సింగా, పుల్లినా... అంతా పెద్ద చెరువు దగ్గరికి పరిగెత్తండ్రా!" తను ముందు పరిగెత్తూ పెద్దగా అరిచాడు శివుడు.

శివుడు పెద్ద చెరువు దగ్గరికి ఎందుకు రమ్మంటున్నాడో వాళ్లకి అర్థం కాలేదు. భీకరంగా కురుస్తున్న ఈ వర్షంలో పారలతో మట్టితీసి చెరువు కట్టకు పొయ్యడం అంటే మాటలుకాదు.

కానీ వాళ్లు శివుడి మాటకు ఎదురు చెప్పలేదు — చెప్పలేరు —శివుడి మాటంటే వాళ్ళకి వేద వాక్కు.

బలిష్టంగా వున్న ఏడెనిమిది మంది యువకులు పెద్ద చెరువు గట్టుకి చేరుకున్నారు.

ఆ ఊరివాళ్లందరికీ నీళ్ళందించే గంగమ్మ తల్లిలాంటి పెద్ద చెరువు ఇప్పుడు జడలు విరబోసుకున్న గంగానమ్మలా శివమెత్తినట్లు పొంగుతోంది.

"రేయ్ ! అంతా పారలూ, పలుగులూ తీసుకోండ్రా!" తలొకటి అందించాడు శివుడు.

వాళ్ళవి అందుకుని ఏం చెయ్యాలన్నట్టు చూశారు. భూమ్యాకాశాలు బద్దలయ్యేలా కురుస్తోంది వర్షం.

"అందరూ దక్షిణం వైపు కట్ట దగ్గరికి పరిగెత్తండి. రాయుడి భూములు వున్న వైపు పెద్ద చెరువు కట్ట పగలగొట్టండి" అరిచాడు శివుడు.

శివుడు చెపుతున్నదేమిటో మొదట అర్థం కాలేదు వాళ్ళకి.

అర్థమైన మరుక్షణం "హే! హే!" అని అరుచుకుంటూ దక్షిణం వైపు కట్టమీదికి పరిగెత్తారు.

వాళ్ల చేతుల్లో గునపాలూ, పారలూ శివుడి త్రిశూలంలా, ఇంద్రుడి వజ్రాయుధంలా, పరుశురాముడి గొడ్డలిలా విజృంభించాయి.

దక్షిణం వైపు చెరువు కట్ట చూస్తుండగానే తెగిపోయింది.

అంత వరకూ పోటెత్తి కట్టలని రాసుకుంటూ ఎటుపోవాలో దిక్కు తోచనట్టున్న పెద్ద చెరువు నీరంతా పరవళ్లు తొక్కుతూ దక్షిణం వైపు రాయుడి భూములను ముంచేయసాగింది.

క్రమక్రమంగా చెరువు నీరు తగ్గింది.

గూడెం రక్షించబడింది.

★★★★

తెల తెలవారుతుండగానే రాయుడి మనుషులు పరుగెత్తు కొచ్చారు.

"అయ్యగారు! దొరగారూ! దక్షిణం వైపు పెద్ద సెరువు కట్ట తెగిపోయిందండీ! మన భూములన్నీ నీళ్ళకయ్యలయిపోయినాయి. కంటికి కనిపించిన మేర నీళ్లు తప్ప భూమి లేదు"

వింపాదిగా వాలు కుర్చీలో కూర్చుని వేడివేడి కాఫీ పెద్ద కంచుగ్లాసుతో తాగుతున్న రాయుడు దిగ్గున లేచాడు.

"మన భూములవైపు చెరువు కట్ట తెగిపోయిందా? ఉక్కులాంటి గట్టురా అది. ఎట్లా తెగిందిరా? ఎట్లా తెగింది?" పిచ్చెక్కినట్టు అరిచాడు రాయుడు.

"కట్ట తెగలేదు. మేమే తెగ్గొట్టాం" సమాధానం వచ్చిన వైపు చూశాడు రాయుడు.

శివుడు, గూడెపు వాళ్లో యాభై మంది విల్చుని వున్నారు. వాళ్లందరి మొహాల్లో సంతోషం, ఉత్సాహం.

కట్ట తెగకొట్టారా? నా భూముల వైపు కట్ట తెగ్గొట్టారా? ఎవ్వరా అది? ఎంత ధైర్యంరా?"

"అవును రాయుడూ! నీ భూముల వైపు చెరువు కట్ట తెగ్గొట్టకుంటే రాత్రికి రాత్రి గూడెం మొత్తం మునిగిపోయేది.

ఈ పాటికి వందలాది శవాలు నీళ్లలో తేలుతుండేవి. ఏమన్నావు రాయుడూ? నిన్న రాత్రి ఏమన్నావు? నీ ట్రాక్టరు బంగారమా? వర్షంలో, బురదలో నడిపితే పాడైపోతుందా? గూడెం జనాలు చచ్చిపోయినా ఫర్వాలేదు. నీ ట్రాక్టరు భద్రంగా వుండాలా? ఇంకేమన్నావు రాయుడూ? పేదవాడి కోపం".

●●●

**రాయుడి నవ్వుకి రెచ్చిపోయిన మాణిక్యం ముందుకి ఉరికాడు.**

●●●